# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




నామినేషన్ల.. జోరు.. | 2

సంపుటి : 01 | సంచిక : 80 | వరంగల్ | శనివారం, 06 డిసెంబర్ 2025 | పేజీలు : 03



## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రచారం



**పాలకుర్తి వాణి, రాయపర్తి:** ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాయపర్తి మండల కేంద్రంలో శుక్రవారం జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెరికేడు, గట్టిగల్లు, ఏకే తండా, కొత్తూరు గ్రామాల్లో పర్యటించి ప్రజలు, ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.





## నామినేషన్ అభ్యర్థుల అవస్థలు

పాలకుర్తి గ్రామ పంచాయతీ ఆవరణంలో నామినేషన్ స్వీకరణ కేంద్రంలో అసౌకర్యాలతో అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల అధికారులు సరైన వసతులు, సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని వాపోయారు. గంటల తరబడి క్యూలో నిల్చోని అవస్థలు పడ్డామని, మహిళలు, వృద్ధుల ఇబ్బందులు వర్ణాతితమన్నారు. నామినేషన్లకు చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున అభ్యర్థులు గ్రామపంచాయతీకి తరలివచ్చారు. ఎస్సై లింగారెడ్డి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## ఇద్దరు భార్యలతో నామినేషన్లు

### ఏ భార్యను సర్పంచ్ చేయాలనే సందిగ్ధంలో భర్త..

**పాలకుర్తి వాణి, సిద్దిపేట :** స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ల గడువు శుక్రవారం నాటికి ముగిసింది. అయితే సిద్ధిపేట జిల్లా అక్బర్ పేటభూంపల్లి మండలం జంగపల్లి సర్పంచ్ గా తన ఇద్దరు భార్యలతో భర్త నామినేషన్లు వేయించారు. నామినేషన్ పత్రాల్లో ఏవైనా తప్పులు ఉండి స్క్రూటినీలో తొలగిస్తారనే భయంతో ఇలా చేసినట్లు వెల్లడి. నామినేషన్ల దాఖలకు గడువు ముగియడంతో సవతులు పోటీలో నిలిచారు.వీరిలో ఒకరు నామినేషన్ ఉపసంహరించుకుంటే ఏకగ్రీవం కానున్న సర్పంచ్ పదవి.

## స్వగ్రామ సేవకు ఎస్సై ఉద్యోగానికి రాజీనామా



**పాలకుర్తి వాణి, కోదాడ :** కోదాడ స్వగ్రామ ప్రజల సేవకే ప్రాధాన్యం ఇస్తూ కోదాడ టౌన్ ఎస్సై పులి వెంకటేశ్వర్లు తీసుకున్న కీలక నిర్ణయం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇంకా ఐదు నెలల సర్వీస్ మిగిలి ఉండగానే గుడిబండ గ్రామ సర్పంచ్ పదవీకి పోటీ చేసేందుకు ఆయన స్వచ్ఛంద విరమణ (వీఆర్ఎస్) కు అర్జీ సమర్పించారు. పుట్టి పెరిగిన ఊరిని ముందుకు తీసుకెళ్లడం, గ్రామీణ సమస్యలను పరిష్కరించడం నా జీవిత ధ్యేయం. ప్రజలకు మరింత చేరువ కావాలన్న ఆలోచనతోనే సర్పంచ్ పదవికి పోటీ చేయాలని నిర్ణయించుకున్నాను అని వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన నిర్ణయాన్ని పోలీసులు ఉన్నతాధికారులు ప్రశంసించారు. గ్రామ పెద్దలు, యువత ఆయన ముందడుగుకు మద్దతు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు. స్వగ్రామ అభివృద్ధికి 'ఉద్యోగం కంటే సేవే గొప్పది' అని నిలబెట్టిన ఎస్సై వెంకటేశ్వర్ల నిర్ణయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో
బీఆర్ఎస్ ర్యాలీ | 3

# జోరుగా నామినేషన్లు



వావిలాల గ్రామపంచాయతీ 4వ వార్డ్ లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన లక్ష్మీనారాయణ కోల (లక్ష్మణ్ గౌడ్)



పాలకుర్తి గ్రామపంచాయతీ 2 వ వార్డ్ (బి.ఆర్.ఎస్) అభ్యర్థినిగా నామినేషన్ దాఖలు చేసిన మామిండ్ల కవితా శోభన్ ముదిరాజ్



పాలకుర్తి మండలం గూడూరు గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాచర్ల స్వరూప పుల్లయ్య




పాలకుర్తి పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థినిగా నామినేషన్ దాఖలు చేసిన ఎపుష్పలీల నాగయ్య గౌడ్



పాలకుర్తి గ్రామ పంచాయతీ 9 వ వార్డ్ బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన జలగం నరేష్




నామినేషన్ దాఖలు చేస్తున్న రేపాల అశోక్, పాలకుర్తి



పాలకుర్తి 11వ వార్డ్ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కమ్మగాని శ్రీకాంత్ గౌడ్




పాలకుర్తి గ్రామ పంచాయతీ 13వ వార్డు సభ్యునిగా నామినేషన్ వేసిన ఎడవెల్లి సోమ మల్లయ్య



పాలకుర్తి సర్పంచ్ బరిలో అనంతోజు రజిత సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు




పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థినిగా నామినేషన్ దాఖలు చేసిన కమ్మగాని విజయ నాగన్న గౌడ్




పాలకుర్తి గ్రామ పంచాయతీ 8 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కమ్మగాని సుధాకర్




పాలకుర్తి గ్రామపంచాయతీ 6 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కామారపు సునీల్



గూడూరు గ్రామ 7 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొండపర్తి విజయలక్ష్మి నామినేషన్

**నామినేషన్ల పర్వం పూర్తవగా అధికార, విపక్ష పార్టీల నుండి ఆశావాహులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బరిలో నిలిచే అభ్యర్థులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝూన్సీరెడ్డి ప్రకటించారు. మండలంలోని అవతాపురం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోటకూరి శ్రీనివాస్ పేరును ఖరారు చేశారు.**



# సర్పంచ్ బరిలో తోటకూరి శ్రీనన్న

## గత పది సంవత్సరాలుగా సామాజిక సేవలో 'శ్రీనన్న'

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** మహబూబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని అవతాపురం గ్రామంలో తోటకూరి మల్లయ్యబుచ్చమ్మ దంపతులకు ఏడుగురు సంతానం కాగ చివరి సంతానంగా తోటకూరి శ్రీనివాస్ యాదవ్ జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం గ్రామంలోని పాఠశాలలో సాగింది. ఇంటర్ తొర్రూరులోని మహాత్మ, డిగ్రీ సమతా కళాశాలలో పూర్తి చేశారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన శ్రీనివాస్ కు పేదరికం అంటే ఏంటో తెలుసు గ్రామంలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను దగ్గరుండి చూసిన వ్యక్తి. జీవితంలో ఉన్నతంగా ఎదిగి పేదలకు సాయం చేయాలని అనుకున్నారు. తన ఆలోచనలకు రాజకీయ రంగ ప్రవేశం చేశారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూనే మండల కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారు. ప్రత్యర్థి పార్టీల నుండి ఎన్ని వత్తిడీలు ఎదురైనా పార్టీ మాత్రం మారలేదు.

### సామాజిక సేవలో ఎప్పుడూ ముందే..

అధికారం ఉంటే ఆస్తులు కూడ పెట్టుకునే ఈ రోజుల్లో అధికారం ఉన్నా లేకపోయినా ఆపదలో ఆదుకోవాలని తపన.. సాయం చేయాలని కోరిక.. ఉన్న తోటకూరి శ్రీనివాస్ తన సంపాదనలో కొంత భాగాన్ని సమాజ సేవకు అందిస్తున్నాడు.



2014 నుంచి తనకు తోచిన సహాయాన్ని అందిస్తూనే ఉన్నాడు. గ్రామంలో ఎవరైనా నిరుపేద మృతి చెందితే 50 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయాలు అందజేస్తు పేద కుటుంబాలకు చేదోడుగా ఉంటున్నాడు. ఇప్పటి వరకు సుమారు వంద మందికి పైగా పార్టీతో భేదాలు లేకుండా గ్రామంలో పేదలందరికీ తను సహాయాన్ని చేస్తూనే ఉన్నాడు. గూడు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబానికి రేకులు ఇప్పించాడు. గ్రామంలో దుర్గామాత ఆలయ అభివృద్ధికి 50 వేలు అందజేశాడు. గ్రామంలో ప్రతి ఏడాది గణపతి నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. ప్రతి ఏటా బతుకమ్మ పండుగకు బహుమతులు అందజేసి మహిళల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాడు. ప్రజల భద్రత దృష్ట్యా వేల రూపాయలు వెచ్చించి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాడు.బంధాలు అనుబంధాలకు నిలయంగా నిలిచిన బలగం సినిమాను గ్రామంలో సొంత ఖర్చుతో ప్రదర్శింపజేశాడు. ప్రమాదాలు జరగకుండా గ్రామంలో స్పీడ్ బ్రేకర్లను సొంత ఖర్చుతో ఏర్పాటు చేశాడు. స్వచ్ఛంద సంస్థను స్థాపించి సమాజ సేవతో పాటు ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానాని గ్రామ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని అంటున్నారు శ్రీనివాస్ యాదవ్.

# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి



పాలకుర్తి వాణి, పాలకుర్తి : రోజువారి వృత్తిలో భాగంగా కల్లుగీత కార్మికుడు తాడిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కింద పడడంతో మృతి చెందిన ఘటన జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పాలకుర్తి చెందిన కల్లు గీత కార్మికుడు కమ్మగాని సోమన్న( బాయికాడి ) తాడి చెట్టు పైనుండి జారిపడి మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన కల్లుగీత కార్మికుడు సోమన్న కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్ గ్రేసీయా చెల్లించి ఆదుకోవాలని సంఘ నాయకులు కోరారు.

# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన వర్ధన్నపేట ఏసీపీ



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలంలో మూడవ విడత లో నిర్వహించే గ్రామ పంచాయతీ చివరి రోజు ఎన్నికల నామినేషన్ల పోలీసు ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. దుబ్బతండ, శాతాపురం, లక్ష్మీనారాయణ పురం, తొర్రూరు నామినేషన్ కేంద్రాలను వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య సందర్శించి బందోబస్తులో ఉన్న సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆయన వెంట పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ ఉన్నారు.




**పాలకుర్తి మండలంలోని వావిలాల, మల్లంపల్లి, దర్దేపల్లి, బమ్మెర, పాలకుర్తిలో నామినేషన్ కేంద్రాలను వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ నరసయ్య సందర్శించారు.**

# గుడికుంట తండా ఏకగ్రీవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** పాలకుర్తి నియోజకవర్గంలో బోణీ కొట్టిన బిఆర్ఎస్ పార్టీ. పాలకుర్తి మండలంలో ఏకగ్రీవమైన గుడికుంట తండా పంచాయితీ. బిఆర్ఎస్ సర్పంచ్ గా జ్యోతిమహేందర్ నాయక్ ను తండావాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుడికుంట గ్రామపంచాయతీ నుండి ఎవరు నామినేషన్ వేయకపోవడంతో ఏకగ్రీవమైన గ్రామపంచాయతీ. దీంతో ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో

# బీఆర్ఎస్ ర్యాలీ



**పాలకుర్తి వాణి, దేవరప్పుల :** స్థానిక ఎన్నికల సమర పోరులో మాజీమంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో 750 మందితో భారీ ర్యాలీతో పెద్దమడూర్ లో బిఆర్ఎస్ అభ్యర్థి పానుగంటి గిరి వార్డు సభ్యులు కసి బారి ర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భంగా బబ్బురు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయ సాధించడం ఖాయమని అన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341